Registered No. HSE/49 [Price : Rs.1.00 Paise

A.P. LEGISLATURE LIBRARY 9 JUL 2020 VELAGAPUDI

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 10] AMARAVATI, TUESDAY, 16th JUNE 2020.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th June, 2020.

## L. A. BILL No. 10 of 2020.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH EXCISE ACT, 1968.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-First year of the Republic of India as follows:-

Short title and commencement

1. (1) This Act may be called the Andhra Pradesh Excise (Amendment) Act, 2020.

(2) It shall be deemed to have come into force on and from the 20th May, 2020.

Amendment of section 2.

Act No. 17 of 1968.

2. In the Andhra Pradesh Excise Act, 1968, (herein after referred to as the Principal Act), in section 2,

(i) after clause (16), the following clause shall be inserted, namely,-

**"(1.6-A)** : Grama / Ward Mahila Samrakshana Karyadarshi means the persons employed in Village / Ward Secretariat and Grama / Ward Volunteers means the persons employed in Village or Ward Secretariat belonging to the Department of Gram Volunteers/ Ward Volunteers and Village Secretariat/ Ward Secretariat."

(ii) after clause (28-A), the following clauses shall be inserted, namely,-

**"(28-B)** "Special Enforcement Bureau" means the Department of Special Enforcement Bureau.

**(28-C)** "Special Enforcement Bureau Officer" means the Commissioner of Special Enforcement Bureau or any other officer employed / posted in Special Enforcement Bureau or invested with powers under the relevant provisions of this Act."

Amendment of section 34.

**3.** In the principal Act, in section 34, in sub-clause(l), for the words "five years", the words "eight years" shall be substituted.

Amendment of section 46.

**4.** In the principal Act, in section 46,-

(i) in sub-sections (1), (2), (3) and (4) after the words "the Deputy Commissioner of Prohibition and Excise", the words "and / or the Deputy Commissioner of Special Enforcement Bureau and / or the Superintendent .of Police / or the Executive Magistrate" shall be inserted.

(ii) in sub-section (5),-

(a) after the words "the Deputy Commissioner of Prohibition and Excise" the words "and / or the Deputy Commissioner of Special Enforcement Bureau and / or the Superintendent of Police / or the Executive Magistrate" shall be inserted; and

(b) after the words "the Commissioner of Prohibition and Excise", the words "and / or to the Commissioner, Special Enforcement Bureau and / or District Magistrate as the case may be" shall be inserted.

(iii) in sub-section (6), for the words "Deputy Commissioner of Prohibition and Excise", the words "District Magistrate / Deputy Commissioner of Prohibition and Excise and / or the Deputy Commissioner of Special Enforcement Bureau and / or the Superintendent of. Police / or the Executive Magistrate" shall be substituted..

5. In the principal Act, in section 46-B, after the words "the Prohibition and . Excise Superintendent", the words "and / or the Assistant " Commissioner, Special Enforcement Bureau and / or the Executive Magistrate" shall be inserted. Amendment of section 46-B.

6. In the principal Act, in section 46-C,- Amendment of section 46-C.

(i) after the words "Deputy Commissioner of Prohibition and Excise", the words "and / or the Deputy Commissioner of Special Enforcement Bureau and / or the Superintendent of Police / or the Executive Magistrate" shall be inserted; and

(ii) after the words "the 'Commissioner of Prohibition and Excise", the words "or the Commissioner, Special Enforcement Bureau or the District Magistrate as the case may be" shall be inserted.

7, In the principal Act, in section 48, for the words "Prohibition and Excise officer", the words "Executive Magistrate or Prohibition and Excise officer, Special Enforcement Bureau Officer" shall be substituted. Amendment of section 48.

8. In the principal Act, in section 50-A, for the words "Prohibition and Excise officer" occurred in both places, the words "Executive Magistrate or Prohibition and Excise officer or Special Enforcement Bureau officer" shall be substituted. Amendment of section 50-A.

9. In the principal Act, after section 50-A, the following new section shall be added, namely,- Insertion of new Section 50-B.

"**Penalty for Criminal Conspiracy** : When two or more persons agree

(a) to commit any offence punishable under this Act, or

(b) to commit breach of condition(s) of licence, permit etc., each of such persons shall on conviction be liable for the punishment in the same manner as if he had abetted such offence."

10. In the principal Act, in section 51,- Amendment of section 51..

(i) in sub-section (1) in sub-clause (iii) of clause(b),- .

(a) after the words "building is situated", the words "or the Grama / Ward Mahila Samrakshana Karyadarshi employed in Village / Ward Secretariat or Grama / Ward Volunteers employed in Village / Ward Secretariat," shall be inserted; and

(b) for the words "Revenue Department", the words "Executive Magistrate or Special Enforcement Bureau" shall be substituted.

(ii) in sub-section (2),-

(a) after the words "Every Prohibition and Excise Officer", at the .beginning[1], the words "and Special Enforcement Bureau officer or Revenue Officer" shall be inserted; and

(b) for the words "Prohibition and Excise Inspector", the words "a Prohibitjon and Excise Inspector or_ _ to Inspector of Special Enforcement Bureau* or to Executive Magistrate" shall be substituted.

(iii) in sub-section (3), in clause (b), for the words "the Commissioner", the words "the Commissioner of Prohibition & Excise and / or the Commissioner, Special Enforcement Bureau / or an Executive Magistrate" shall be substituted.

Amendment of section 53.

**11.** In the principal Act, in section 53, in sub-section (1), for the words "Revenue Department", the words "Executive Magistrate or Special Enforcement Bureau" shall be substituted.

Amendment of section 53-A..

**12.** In the principal Act, in section 53-A, -

(a) after the words "Police and Revenue", the words "and Department of Gram Volunteers/ Ward Volunteers and Village Secretariat/ Ward Secretariat" shall be inserted; and

(b) for the-words "a Prohibition and Excise officer", the words "an Executive Magistrate or a Prohibition and Excise officer or a Special Enforcement Bureau Officer" shall be substituted.

Amendment of section 55.

**13.** In the principal Act, in section 55,-

(a) after the words "a Collector", the words "or Executive Magistrate" shall be inserted; and

(b) after the words-"Prohibition and Excise Sub-Inspector", the words "or any Special Enforcement Bureau Officer not below the rank of Sub-inspector" shall be inserted.

Amendment of section 56.

**14.** In the principal Act, in section 56,-

(i) in the marginal heading, after the words "Prohibition and Excise Officer", the words "and Special Enforcement Bureau Officer" shall be inserted.

(ii) in sub-section (1), after the words "Excise Sub-Inspector", the words "or Special Enforcement Bureau Officer not below the rank of a Sub-Inspector" shall be inserted,

(iii) in sub-section (2), after the words "Prohibition and Excise Officer" the words "or a Special Enforcement Bureau Officer" shall be inserted.

**15.** In the principal Act, after section 56, the following new section along with a proviso shall be added, namely,- Insertion of New section 56-A.

**"56-A. Cognizance and trial of offence:-** Notwithstanding anything contained in the Code of Criminal Procedure, 1973, all offences under this Act shall be cognizable and the provisions of the said code with respect to cognizable offences shall apply to them.

Provided that the offences punishable with imprisonment for a term not exceeding two years under this Act shall be tried in accordance with the procedure prescribed by chapter XXI of the Code of Criminal Procedure, 1973."

**16.** In the principal Act, in section 57, after the words "Prohibition and Excise Sub-Inspector", the words "or a Special Enforcement Bureau Officer not below the rank of a Sub-Inspector" shall be inserted. Amendment of section 57.

**17.** In the principal Act, in section 58,- Amendment of section 58.

(i) In the marginal heading, after the words "Prohibition and Excise Officer", the words "or Special Enforcement Bureau Officer"' shall be added.

(ii) after the words "Prohibition and Excise Sub-Inspector" the words "or Special Enforcement Bureau Officer, not below the rank of a Sub- Inspector" shall be inserted.

**18.** In the principal Act, in section 60,- Amendment of section 60.

(i) in sub-section (1), for the words "Prohibition and Excise Officer", the words "Executive Magistrate or Prohibition and Excise Officer and/ or Special Enforcement Bureau Officer" shall be substituted.

(ii) in sub-section (2), in clause(a) after the words "Prohibition and Excise Officer", the words "or Special Enforcement Bureau Officer," shall be inserted.

**19.** In the principal Act, in section 61,-

(i) in the marginal heading, after the words "Prohibition and Excise Department", the words "or to Special Enforcement Bureau" shall be added at the end.

(ii) in sub-section (1),-

(a) in clause (a), after, the words, "the Collector or", the words "Executive Magistrate or" shall be inserted.

(b) in clause (b), after the words "a Prohibition and Excise officer or Police officer", the words "or Special Enforcement Bureau Officer" shall be added at the end.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh is committed itself to reducing alcohol consumption in the state with a view to improve the standards of living of its people. A number of proactive steps have been taken in this direction to ensure its commitment towards the cause of reduction in alcohol consumption and moving towards better life. Notable among them are reduction in the number of retail liquor shops by 33%, removal of private persons from retail liquor trade (shops), dispensing with Permit Rooms, limiting the maximum possession of liquor and beer to (3) bottles of any size, reduction in business hours, increasing the retail price of liquor and beer, enhancement of punishments, constitution of Madya Vimochana Prachara Committee to create awareness among public on the evils of consumption of liquor / intoxicants, etc.

In-furtherance of the Government's policy, a new Department called Special Enforcement Bureau has been created as a specialized and dedicated Department to curb all kinds of illegal activities relating to liquor and sand vide G.O.Ms.No.41, General Administration (Cabinet-II) Department dt.09.05.2020. The posts of the existing Prohibition and Excise Department have been distributed between Special Enforcement Bureau and Prohibition and Excise Department in the ratio of 70:30 and the functions have also been divided. All the (208) Prohibition and Excise Stations, check posts, mobile patrol parties and task forces have been kept at the disposal of the Special Enforcement Bureau, It is also ordered vide G.O.Ms.No.158, Revenue (Excise-II) Department dt.20.05.2020 that the Prohibition & Excise Officers working in Special Enforcement Bureau shall continue to exercise the powers of enforcement under the A.P. Excise Act, 1968.

At present, the powers of enforcement under relevant sections of the A.P. Excise Act, 1968 are concurrently exercised by the Departments of Prohibition and Excise, Police and Revenue. Since the Special Enforcement Bureau is created with the objective of curbing offences relating to liquor, among other things, in furtherance of the cause of reduction in consumption of liquor, there is an imperative need to amend the provisions of A.P. Excise Act, 1968 empowering the Special Enforcement Bureau in respect of enforcement.

Further, there is a felt need to enhance the penalties to deter the anti-social lements from indulging. in manufacture of illicit / spurious liquor, cross border smuggling of liquor, etc., taking advantage of the situation arising out of reduction in number of shops, increase in the prices of liquor and beer etc. Besides, "there is an imperative need to include provisions duly prescribing penalty for criminal conspiracy and making all the offences punishable under the Act as cognizable offences.

In order to achieve the aforesaid objects, the Government have decided to make suitable amendments to the Andhra Pradesh Excise Act, 1968.

This Bill seeks to give effect to the above decisions.

**K. NARAYANA SWAMY**
**DEPUTY CHIEF MINISTER**
**(EXCISE & COMMERCIAL TAXES)**

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**K. NARAYANA SWAMY**
**DEPUTY CHIEF MINISTER**
**(EXCISE & COMMERCIAL TAXES)**

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Excise (Third Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K. NARAYANA SWAMY**
**DEPUTY CHIEF MINISTER**
**(EXCISE & COMMERCIAL TAXES)**

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2020, జూన్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2020లోని 10వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయొకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2020 మే, 20వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1968లోని 17వ చట్టము.

2. (ఇందు ఇటు మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968 యొక్క 2వ పరిచ్ఛేదములోని,-

(i) ఖండము (16) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(16-ఏ) గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి అనగా గ్రామ/వార్డు సచివాలయములో నియమించబడిన వ్యక్తులు మరియు గ్రామ/వార్డు వాలంటీర్లు అనగా గ్రామ వాలంటీర్లు/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ సచివాలయము/వార్డు సచివాలయ శాఖకు చెందిన గ్రామ లేదా వార్డు సచివాలయములో నియమించబడిన వ్యక్తులు."

(ii) ఖండము (28-ఏ) తరువాత, ఈ క్రింది ఖండములను చొప్పించవలెను, అవేవనగా,-

"(28-బీ) "ప్రత్యేక అమలు బ్యూరో" అనగా ప్రత్యేక అమలు బ్యూరో శాఖ అని అర్థము.

(28-సీ) "ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అనగా ప్రత్యేక అమలు బ్యూరో కమీషనరు లేదా నియమించబడిన ఎవరేని ఇతర అధికారి/ప్రత్యేక అమలు బ్యూరోలో నియమించబడిన లేదా ఈ చట్టపు సంబంధిత నిబంధనల క్రింద అధికారములను అప్పగించబడిన వ్యక్తి అని అర్థము."

34వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 34వ పరిచ్ఛేదపు ఉప-ఖండము (1)లోని "ఐదు సంవత్సరములు" అను పదములకు బదులుగా "ఎనిమిది సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

46వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క, 46వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదములు (1), (2), (3) మరియు (4)లలోని, "మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు" అను పదముల తరువాత "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో డిప్యూటీ కమీషనరు మరియు/లేదా పోలీసు సూపరింటెండెంటు/లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (5)లో,-

(ఎ) "మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు" అను పదముల తరువాత "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో డిప్యూటీ కమీషనరు మరియు/లేదా పోలీసు సూపరింటెండెంటు/లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను; మరియు

(బి) "మద్యనిషేధ మరియు అబ్కారీ కమీషనరు" అను పదముల తరువాత "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో కమీషనరు మరియు/లేదా సందర్భానుసారము జిల్లా మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (6)లోని "మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు" అను పదములకు బదులుగా "జిల్లా మేజిస్ట్రేటు/మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో డిప్యూటీ కమీషనరు మరియు/లేదా పోలీసు సూపరింటెండెంటు/లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను ఉంచవలెను.

46-బీ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టము యొక్క 46-బీ పరిచ్ఛేదములోని "మద్యనిషేధ మరియు అబ్కారీ సూపరింటెండెంటు" అను పదముల తరువాత, "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో సహాయ కమీషనరు మరియు/లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను.

46-సీ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టము యొక్క 46-సీ పరిచ్ఛేదములో,-

(i) "మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనరు" అను పదముల తరువాత, "మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో డిప్యూటీ కమీషనరు మరియు/లేదా పోలీసు సూపరింటెండెంటు/లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను; మరియు

(ii) "మద్యనిషేధ మరియు అబ్కారీ కమీషనరు" అను పదముల తరువాత "లేదా ప్రత్యేక అమలు బ్యూరో కమీషనరు లేదా సందర్భానుసారము జిల్లా మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను.

48వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టము యొక్క 48వ పరిచ్ఛేదములోని "మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి" అను పదములకు బదులుగా "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి, ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను.

50-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

8. ప్రధాన చట్టము యొక్క 50-ఏ పరిచ్ఛేదములోని "మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి" అను పదములకు బదులుగా వచ్చు రెండుచోట్ల "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను.

9. ప్రధాన చట్టము యొక్క 50-ఏ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,- 50-బీ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

"నేరపూరిత కుట్రకు పెనాల్టీ: ఇద్దరు లేదా అంతకు మించిన వ్యక్తులు అంగీకరించినపుడు-

(ఎ) ఈ చట్టము క్రింద శిక్షించబడదగు ఏదేని అపరాధమును చేయుటకు, లేదా

(బి) లైసెన్సు షరతు(లు), అనుమతి మొదలైన వాటిని ఉల్లంఘించుటకు,

-అట్టి ప్రతి వ్యక్తులు దోషస్థాపన చేయబడిన మీదట అట్టి అపరాధమునకు పురికొల్పినట్లుగానే అదేమాదిరిగా శిక్షకు పాత్రులు కావలెను."

10. ప్రధాన చట్టము యొక్క 51వ పరిచ్ఛేదములో,- 51వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి) యొక్క ఉప-ఖండము (iii)లోని,-

(ఎ) "భవనము ఉన్న ప్రాంతము" అను పదముల తరువాత, గ్రామ/వార్డు సచివాలయములో నియమించబడిన లేదా గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి లేదా గ్రామ/వార్డు సచివాలయములో నియమించబడిన గ్రామ/వార్డు వాలంటీర్లు అను పదములను చొప్పించవలెను; మరియు

(బి) "రెవిన్యూ శాఖ" అను పదములకు బదులుగా "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా ప్రత్యేక అమలు బ్యూరో" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లో,-

(ఎ) ప్రారంభములోగల "ప్రతి మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి" అను పదముల తరువాత "మరియు ప్రత్యేక అమలు బ్యూరో అధికారి లేదా రెవిన్యూ అధికారి" అను పదములను చొప్పించవలెను; మరియు

(బి) "మద్యనిషేధ మరియు ఆబ్కారీ ఇన్‌స్పెక్టరు" అను పదముల తరువాత "మద్యనిషేధ మరియు ఆబ్కారీ ఇన్‌స్పెక్టరు లేదా ప్రత్యేక అమలు బ్యూరో ఇన్‌స్పెక్టరుకు లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటుకు" అను పదములను ఉంచవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (బి)లో "కమీషనరు" అను పదములకు బదులుగా "మద్యనిషేధ మరియు అబ్కారీ కమీషనరు మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో కమీషనరు/లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను ఉంచవలెను.

11. ప్రధాన చట్టము యొక్క 53వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని "రెవిన్యూ శాఖ" అను పదములకు బదులుగా "కార్యనిర్వాహక మెజిస్ట్రేటు లేదా ప్రత్యేక అమలు బ్యూరో" అను పదములను ఉంచవలెను. 53వ పరిచ్ఛేదమునకు సవరణ.

12. ప్రధాన చట్టము యొక్క 53-ఏ పరిచ్ఛేదములోని,- 53-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

(ఎ) "పోలీసు మరియు రెవిన్యూ" అను పదముల తరువాత "మరియు గ్రామ వాలంటీర్ల యొక్క శాఖ/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ సచివాలయము/వార్డు సచివాలయము" అను పదములను చొప్పించవలెను; మరియు

(బి) "మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి" అను పదములకు బదులుగా "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను.

55వ పరిచ్ఛేదమునకు సవరణ.

13. ప్రధాన చట్టము యొక్క 55వ పరిచ్ఛేదములో,-

(ఎ) "కలెక్టరు" అను పదముల తరువాత "లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేటు" అను పదములను చొప్పించవలెను; మరియు

(బి) "మద్యనిషేధ మరియు అబ్కారీ సబ్-ఇన్‌స్పెక్టరు" అను పదముల తరువాత "లేదా సబ్-ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువకాని ఎవరేని ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

56వ పరిచ్ఛేదమునకు సవరణ.

14. ప్రధాన చట్టము యొక్క 56వ పరిచ్ఛేదములో,-

(i) మార్జినలు శీర్షికలోగల "మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి" అను పదముల తరువాత "మరియు ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (1)లోని అబ్కారీ సబ్-ఇన్‌స్పెక్టరు" అను పదముల తరువాత "లేదా సబ్-ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువకాని ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (2)లోని "మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి" అను పదముల తరువాత "లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

56-ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

15. ప్రధాన చట్టము యొక్క 56వ పరిచ్ఛేదము తరువాత వినాయింపుతో పాటు ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,-

"56-ఏ. అపరాధముపై మరియు నేరముపై విచారణ:- క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము క్రింది అన్ని అపరాధముల విచారణ యోగ్యమైనవిగా ఉండి మరియు విచారణ యోగ్యమైన అపరాధముల విషయములో సదరు స్మృతి యొక్క నిబంధనలు, వాటికి వర్తించవలెను:

అయితే, ఈ చట్టము క్రింద రెండు సంవత్సరములకు మించని కారావాసముతో శిక్షించబడదగు అపరాధములు, క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క అధ్యాయము-XXI ద్వారా విహితపరచబడిన ప్రక్రియను అనుసరించి విచారించబడవలెను."

57వ పరిచ్ఛేదమునకు సవరణ.

16. ప్రధాన చట్టము యొక్క 57వ పరిచ్ఛేదములోని "మద్యనిషేధ మరియు అబ్కారీ సబ్-ఇన్‌స్పెక్టరు" అను పదముల తరువాత "లేదా సబ్-ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువకాని ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

58వ పరిచ్ఛేదమునకు సవరణ.

17. ప్రధాన చట్టము యొక్క 58వ పరిచ్ఛేదములో,-

(i) మార్జినలు శీర్షికలో గల "మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి" అను పదముల తరువాత "లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చేర్చవలెను.

(ii) "మద్యనిషేధ మరియు ఆబ్కారీ సబ్-ఇన్‌స్పెక్టరు" అను పదముల తరువాత "లేదా సబ్-ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువకాని ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

18. ప్రధాన చట్టము యొక్క 60వ పరిచ్ఛేదములో,- 60వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉప-పరిచ్ఛేదము (1)లో గల "మద్యనిషేధ మరియు ఆబ్కారీ అధికారి" అను పదములకు బదులుగా "కార్య నిర్వాహక మేజిస్ట్రేటు లేదా మద్యనిషేధ మరియు ఆబ్కారీ అధికారి మరియు/లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎ)లోని "మద్యనిషేధ మరియు ఆబ్కారీ అధికారి" అను పదముల తరువాత "లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చొప్పించవలెను.

19. ప్రధాన చట్టము యొక్క 61వ పరిచ్ఛేదములో,- 61వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) మార్జినలు శీర్షికలో గల "మద్యనిషేధ మరియు ఆబ్కారీ శాఖ" అను పదముల తరువాత "లేదా ప్రత్యేక అమలు బ్యూరోకు" అను పదములను చివరన చేర్చవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(ఎ) ఖండము (ఎ)లోని "కలెక్టరు లేదా" అను పదముల తరువాత "కార్యనిర్వాహక మేజిస్ట్రేటు లేదా" అను పదములను చొప్పించవలెను.

(బి) ఖండము (బి)లోని "మద్యనిషేధ మరియు ఆబ్కారీ అధికారి లేదా పోలీసు అధికారి" అను పదముల తరువాత "లేదా ప్రత్యేక అమలు బ్యూరో అధికారి" అను పదములను చివరన చేర్చవలెను.

## ఉద్దేశాలు -కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము తన ప్రజల జీవన ప్రమాణములను మెరుగుపరచే దృష్ట్యా, రాష్ట్రములో మద్యం వినియోగాన్ని తగ్గించేందుకు కృతనిశ్చయముతో ఉన్నది. మద్యం వినియోగాన్ని తగ్గించేందుకైన దృఢ నిశ్చయాన్ని మరింత సమర్ధవంతంగా అమలు జరిపేందుకు గాను ఈ దిశలో అనేక ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. వాటిలో ముఖ్యమైనవి మద్యం రిటైలు షాపుల సంఖ్య 33 శాతానికి తగ్గించడం, మద్యం రిటైలు వర్తకం నుండి ప్రైవేటు వ్యక్తుల తొలగింపు, అనుమతి గదులకు స్వస్తి పలకడం, ఏ పరిమాణంలోనైనను మద్యం మరియు బీరు సీసాల సంఖ్య (3)కి గరిష్టంగా కుదించడం, వ్యాపార గంటల తగ్గింపు, మద్యం మరియు బీరు రిటైలు ధరను గణనీయంగా పెంచడం, శిక్షలు అధికం చేయడం, మద్యం/మత్తు పదార్థాలు మొదలైన వాటి వినియోగం వలన సంభవించే దుష్పరిణామాల పట్ల ప్రజలలో జాగృతిని కలిగించేందుకు మద్య విమోచన ప్రచార కమిటీని ఏర్పాటు చేయడం వంటివి చేరి ఉన్నాయి.

మద్యం మరియు ఇసుకకు సంబంధించిన అన్నిరకాల అక్రమ కార్యకలాపాలను అరికట్టే ప్రభుత్వ విధాన నిర్ణయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకుగాను 09-05-2020వ తేదీగల సాధారణ పరిపాలన (క్యాబినెట్-II) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.41 ద్వారా ప్రత్యేక అమలు బ్యూరో అని పిలువబడే ఒక క్రొత్త శాఖను సృష్టించడం జరిగింది. మద్యనిషేధ మరియు అబ్కారీ శాఖలో ప్రస్తుతం ఉన్న పోస్టులను ప్రత్యేక అమలు బ్యూరో మరియు మద్యనిషేధ మరియు అబ్కారీ శాఖల మధ్య 70:30 నిష్పత్తిలో పంపిణీచేసి మరియు విధులను కూడా విభజించడమైనది. మొత్తం (208) మద్యనిషేధ మరియు అబ్కారీ స్టేషన్లు, చెక్‌పోస్టులు, సంచార గస్తీ బృందాలు మరియు టాస్క్‌ఫోర్సులను ప్రత్యేక అమలు బ్యూరో పరిధి క్రింద ఉంచడం జరిగింది. ప్రత్యేక అమలు బ్యూరోలోపనిచేస్తున్న మద్యనిషేధ మరియు అబ్కారీ శాఖ అధికారులు ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968 క్రింద అమలు అధికారాలను వినియోగించటం కొనసాగిస్తారని 20-05-2020 తేదీగల రెవిన్యూ (అబ్కారీ-II) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.158 ద్వారా కూడా ఉత్తరువు జారీచేయడం జరిగింది.

ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968లోని సంబంధిత అమలు అధికారములను ఏకకాలములో మద్యనిషేధ మరియు అబ్కారీ శాఖలు, పోలీసు మరియు రెవిన్యూ శాఖలు వినియోగిస్తున్నాయి. ఇతర విషయములతో పాటు మద్యమునకు సంబంధించిన అపరాధములను తగ్గించే లక్ష్యంతో ప్రత్యేక అమలు బ్యూరో సృష్టించబడినందున, మద్యం వినియోగాన్ని మరింత తగ్గించేందుకుగాను అమలు విషయములో ప్రత్యేక అమలు బ్యూరోను మరింత సమర్ధవంతము గావించేందుకు ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము, 1968 యొక్క నిబంధనలను సవరించుట అనివార్యమయింది.

అంతేకాక, మద్యము షాపుల తగ్గింపు, మద్యము మరియు బీరు మొదలైన వాటి ధరలు పెరగడం వంటి పరిస్థితులను ఆసరాగా తీసుకొని సరిహద్దు ప్రాంతాలలో అక్రమ/నకిలీ మద్యము తయారీలో సంఘ విద్రోహశక్తులు పాల్గొనకుండా కట్టుదిట్టంగా నిరోధించేందుకు పెనాల్టీలను పెంచవలసిన అవసరమున్నదని భావించడమైనది. దానికి తోడుగా నేరపూరిత కుట్రలకు తగురీతిలో నిబంధనలను చేర్చడం అనివార్యమైంది. తద్వారా చట్టము క్రింది సంబంధిత అన్ని అపరాధములను విచారణ యోగ్యమైనవిగా చేయుటకు వీలవుతుంది.

పైన పేర్కొనబడిన లక్ష్యసాధనకు ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968కి తగిన సవరణలు చేయుటకు ప్రభుత్వము నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు ఆబ్కారీ

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2) వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు ఆబ్కారీ

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కళత్తూరు నారాయణస్వామి**
ఉప ముఖ్యమంత్రి
వాణిజ్య పన్నులు మరియు ఆబ్కారీ

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.